RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 299 పేజీలు - 08 బుధవారం 23 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్

● ముగ్గురు చిన్నారుల మృతి తీవ్ర విషాదం.. మరో 23 మందికి గాయాలు ● ప్రతి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మరో 23 మంది చిన్నారులు గాయపడిన నేపథ్యంలో వారికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం మిగతా2లో...

## అట్టడుగు వర్గాల అభివృద్ధే

# ప్రభుత్వ లక్ష్యం

● దళితులు, ఆదివాసీలు, గిరిజనులను దృష్టిలో ఉంచుకునే సంక్షేమ పథకాలు

● పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలి: సీఎం రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** దళితులు, ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.మంగళవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై నిర్వహించిన కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరాగాంధీని దళితులు, ఆదివాసీలు, గిరిజనులు ఇప్పటికీ మరిచిపోలేదని పేర్కొన్నారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదేనని కొనియాడారు. ఆమె స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 31 శాతం మంది లబ్ధిదారులు దళితులేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. మిగతా2లో...



## ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్ని ప్రమాదం

ఏసీ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృతి

24 మందికి అస్వస్థత ..ప్రయివేటు ఆస్పత్రులకు తరలింపు

విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

ఆస్పత్రిని సందర్శించినవైద్యారోగ్య శాఖ మంత్రి

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తల్లి గర్భం నుంచి బయటకు వచ్చి కండ్లు కూడా సరిగా తెరవని నవజాత శిశువులు చికిత్స పొందుతున్న ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రంలో ఏసీలో షార్ట్‌సర్క్యూట్‌తో పేలుడు సంభవించింది. దీంతో ఒక్కసారిగా మిగతా2లో...

## వందే మాతరం పాడకుంటే జైలు శిక్ష కరెక్ట్ కాదు: సుప్రీంకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** జాతీయ గీతం 'వందేమా తరం'ను పూర్తిగా పాడేందుకు అభ్యంతరం వ్యక్తం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వానికి జాతీయ గీతం నిడివి, పరిధిని పెంచేందుకు అధికారం ఉందని, ఇది వ్యక్తిగత, సామూహిక మతస్వేచ్ఛను మిగతా2లో...



## ఒప్పందాన్ని తిరస్కరిస్తే.. ఇరాన్‌ను నాశనం చేస్తాం

- ఐరాస జనరల్ అసెంబ్లీలో ట్రంప్ బెదిరింపు



**తొలి అక్షరం/న్యూయార్క్ సెప్టెంబర్ 22 :** పశ్చిమాసియాలో యుద్ధం ముగిం పుపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దాడులను పునఃప్రారంభించాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. నవంబర్ 3న జరిగే మధ్యంతర ఎన్నికల మిగతా2లో...

## అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్. లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాసేపట్లో ఆయనను కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి హైదరాబాద్ ఎర్రగడ్డలోని లక్ష్మీభాస్కర్ నివాసంతో పాటు మరో 7 ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి, మణికొండ, మిగతా2లో...



## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల

# ప్రదానోత్సవం

● దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న అనంత్ నాగ్ ● ఉత్తమ నటుడి అవార్డును అందుకున్న మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్ ● 'కల్కి 2898 ఏడీ'కి రెండు జాతీయ అవార్డులు ● తెలుగు సినిమాలు 'పుష్ప 2', 'కమిటీ కుర్రోళ్లు', '35.. చిన్న కథ కాదు', 'లక్కీ భాస్కర్'కు అవార్డులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** ప్రతిష్ఠాత్మకమైన 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో తారల తళుకుబెళుకుల మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వేదికగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పలువురు ప్రముఖ సినీ నటులు, సాంకేతిక నిపుణులు పురస్కారాలు అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, బాలీవుడు నటుడు కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. భ్రమయుగం చిత్రానికి మమ్ముట్టిని, చందూ ఛాపియన్ చిత్రానికి కార్తిక్ ఆర్యన్‌ను ఈ అవార్డు వరించింది. ఉత్తమ చిత్రంగా ఆర్టికల్ 370 నిలిచింది. ఈ చిత్రంలో నటించిన యామీ గౌతమ్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. అమరన్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజ్‌కుమార్ పెరియసామి అవార్డును అందు కున్నారు.**సత్తా చాటిన తెలుగు సినిమాలు...** జాతీయ అవార్డుల్లో మిగతా2లో...

## మూడు రాష్ట్రాల్లో 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 12 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. వీటిలో యూపీలో 10, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికల నోటిఫికేషన్ సెప్టెంబర్ 29న విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 వరకు గడువు విధించారు. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన, 9న ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు మిగతా2లో...

## భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



2లో

## దసరాకు కొత్త పింఛన్లు

- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



2లో

# విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**● యాదాద్రి ప్లాంట్‌లో 4,000 మెగావాట్లకు కేవలం 400 మెగావాట్ల ఉత్పత్తి ● రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం: హరీశ్‌రావు**



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ముఖ్యనేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు 7 గంటలకు మించి విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆయన విమర్శించారు. 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ప్రస్తుతం కేవలం 400 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సామర్థ్యం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్టీపీసీ 800 మెగావాట్ల ప్లాంట్‌ను అందిస్తామని ప్రతిపాదించినప్పటికీ ప్రభుత్వం నిరాకరించిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తక్కువ వోల్టేజీ విద్యుత్ కారణంగా రైతుల వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రైతులకు నిరంతరాయం గా, నాణ్యమైన విద్యుత్ అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు సినిమాలు సత్తా చాటాయి. 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు లభించాయి. 'కల్కి 2898 ఏడీ' ప్రజాదరణ పొందిన ఉత్తమ చిత్రంగా నిలిచింది. అలాగే సినిమాకు అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషించిన ప్రొడక్షన్ డిజైనర్ నితిన్ జిహానికి బెస్ట్ ప్రొడక్షన్ డిజైనర్ అవార్డు లభించింది. 'కల్కి 2898 ఏడీ' చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు అశ్వినీదత్, స్వప్నదత్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని అవార్డులు అందుకున్నారు.

'పుష్ప 2' చిత్రానికి ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్‌గా సుకుమార్ జాతీయ అవార్డును అందుకున్నారు.

ఇక కమిటీ కుర్రోళ్లు, 35.. చిన్న కథ కాదు, లక్కీ భాస్కర్ సహా పలు చిత్రాలు వివిధ విభాగాల్లో మొత్తం 9 అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం.

'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి రెండు కేటగిరీల్లో వచ్చిన అవార్డులను మేకర్స్ అందుకున్నారు.

పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి, శ్రీ రాధా దామోదర స్టూడియోస్ తరపున నిహారిక కొణిదెల 'ఉత్తమ తెలుగు చిత్రం' విభాగంలో 'రజత కమలం' అవార్డును స్వీకరించగా, దర్శకుడు యదు వంశీ కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుని అందుకున్నారు.

ఈ చిత్రానికి పి. రవి కుమార్ 'ఉత్తమ మేకప్' అవార్డును అందుకున్నారు.

ఈ వేడుకకు నాగబాబు, పద్మజ కొణిదెల, ఫణి అడపాక తదితరులు హాజరయ్యారు.

# మూడు రాష్ట్రాల్లో 12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్టు ఈసీ ఒక ప్రకటనలో వెల్లడించింది. యూపీలో నవంబర్ 25తో ముగియనున్న 10 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీరిలో బిజెపికి చెందిన అరుణ్‌సింగ్, గీతా శాక్య, నీరజ్ శేఖర్, బృజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, హర్దీప్‌సింగ్ పురి ఉన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్‌గోపాల్ యాదవ్, బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన రామ్‌జీ గౌతమ్ పదవీకాలం కూడా ముగియనుంది. మాజీ ఉపముఖ్యమంత్రి దినేశ్ శర్మ రాజీనామాతో మరో రాజ్యసభ స్థానం సెప్టెంబర్ 11 నుంచి ఖాళీగా ఉంది. అండమాన్-నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన నేపథ్యంలో ఆయన రాజీనామా అమల్లోకి వచ్చింది. ప్రస్తుత అసెంబ్లీ బలాబలాల ప్రకారం యూపీలో బిజెపి నేతృత్వంలోని కూటమి 8 స్థానాలు, సమాజ్‌వాదీ పార్టీ 2 స్థానాలు గెలుచుకునే అవకాశముందని రాజకీయ లెక్కలు సూచిస్తున్నాయి. దీంతో బీఎస్పీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చు. ఇక ఉత్తరాఖండ్‌లో బిజెపి సభ్యుడు నరేశ్ బన్సాల్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఆ ఒక్క స్థానానికి ఎన్నిక జరగనుంది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో నటులు కోయెల్ మల్లిక్‌గా ప్రసిద్ధి చెందిన రుక్మిణి మల్లిక్ జూలై 16న రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికైన సభ్యులు 2032 ఏప్రిల్ 2 వరకు మిగిలిన పదవీకాలాన్ని కొనసాగిస్తారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మంటలు చెలరేగడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. వైద్య సిబ్బంది కేకలు వేస్తూ బయటకి వచ్చి ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు వస్తున్నాయని తెలపడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ విభాగానికి చేరుకుని 27 మంది నవజాత శిశువులను కాపాడారు. అందులో ఒకరు అప్పటికే మృతి చెందారు. ఇద్దరు చిన్నారులు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ప్రాణం కోల్పోయారు. **అర్ధరాత్రి ఉరుకులు పరుగులు** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్)లోని ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రంలో సోమవారం 11.45 గంటల సమయంలో కు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ విభాగంలోని రిసెప్షన్ వద్ద ఉన్న ఏసీలో షార్ట్‌సర్క్యూట్‌తో పేలుడు సంభవించింది. అందులోని గ్యాస్ లీకై దట్టమైన పొగ అలుముకుంది. అక్కడున్న వైద్యులు, సిబ్బంది భయంతో పరుగులు తీశారు. దీంతో అక్కడ ఏం జరుగుతుందో తెలియని అయోమయం నెలకొంది. తల్లిదండ్రులు, కుటుంబీకులు కొంత మంది సిబ్బంది లోపలకు వెళ్లి చిన్నారులను ఒక్కొక్కరినీ బయటకు తీసుకొచ్చారు. అప్పటికే చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రుల రోదనలు, చిన్నారుల ఏడుపులతో ఆ వార్డు దద్దరిల్లింది. మిగతా వార్డుల్ల చికిత్స పొందుతున్న రోగుల సహాయకులు, వైద్య సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. కొంతమంది సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి నవజాత శిశువులను కాపాడారు. అయినప్పటికీ ఓ శిశువు పొగతో ఊపిరాడక ప్రాణం కోల్పోయింది. ప్రమాద తీవ్రత పెరగకుండా ఆ వార్డులో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో ఇంక్యుబేటర్లు పనిచేయడం ఆగిపోయాయి. వెంటిలేటర్లపై ఉన్న నలుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్ధరాత్రి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ రిమ్స్‌కు చేరుకుని సంఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులను జిల్లా కేంద్రంలోని ప్రయివేటు చిల్డ్రన్ ఆస్పత్రులకు తరలించారు. **కండ్లు తెరవక ముందే ఆగిన ఊపిరి** ఇచ్చోడ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన సలీంఖాన్(ఫీర్‌ఖాన్)-సబానాఖాన్‌కు శుక్రవారం పాప జన్మించింది. ఏడు నెలలకే పాప జన్మించడంతో ఎస్ఎన్‌సీయూలో ఉంచారు. షార్ట్ సర్క్యూట్‌తో మంట లు వ్యాపించడంతో ఊపిరాడక చిన్నారి మృతి చెందింది. ఇంద్రవెల్లి మండలంలోని గిన్నెరకు చెందిన షేకుబాయి-కుమ్ర దినేష్ దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ జన్మించింది. ఎనిమిది నెలలకే బిడ్డ పుట్టడంతో ఎస్ఎన్‌సీయూలో ఉంచారు. పొగ వల్ల అస్వస్థతకు గురైన చిన్నారిని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన సబా సమ్రిన్-తౌఫిక్ దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ జన్మించింది. బరువు 1100 గ్రాములే ఉండటంతో ఎస్ఎన్‌సీ యూలో ఉంచారు. పొగతో ఊపిరాడక చిన్నారి అస్వస్థతకు గురైంది. మొదట జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం నిర్మల్, అక్కడి నుంచి నిజామాబాద్‌కు తరలించారు. అక్కడికి చేరుకునే సమయంలోనే చిన్నారి మృతిచెందింది. **సమగ్ర విచారణ చేపడతాం : మంత్రి దామోదర రాజనర్సింహ** వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జడ్ చోంగ్తూ, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో మంగళవారం రిమ్స్‌కు చేరుకున్నారు. ఎస్ఎన్‌సీయూతో పాటు పలు వార్డులను పరిశీలించారు. రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. దాదాపు గంటకుపైగా పలువురు రోగులతో మాట్లాడి సంఘటన తీరు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ ఆడిట్‌లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లో అందే నివేదిక ఆధా రంగా తగు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా 150 పడకలతో కూడిన మాతా శిశుసంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేప డతామన్నారు. వంద రోజుల్లో రిమ్స్ ప్రక్షాళన చేపట్టి రూపురేఖలు మార్చుతామన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని చెప్పారు.

## అట్టడుగు వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని వివరించారు. తెలంగాణలో 3 కోట్ల 48 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని సీఎం తెలిపారు. సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మెరుగైన భోజనం అందించగలుగుతున్నామని చెప్పారు. ఈ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బాధితులకు అందించాల్సిన నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. "చదువొక్కటే జీవితాలను మారుస్తుంది. అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదు. పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించండి. రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల అభివృద్ధికి కృషి చేద్దాం. ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

## రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కారణంగానే ఇంతటి దుర్ఘటన చోటుచేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. అభంశుభం తెలియని చిన్నారులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ వైద్య రంగం నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలోని పరిస్థితులపై జిల్లా స్థాయి బీఆర్ఎస్ నాయకులు పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికీ చర్యలు తీసుకోలేదని కేటీఆర్ పేర్కొన్నారు. పిల్లల వార్డులో అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ పర్యవేక్షణ లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర ఘటన చోటుచేసుకుందని విమర్శించారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తక్షణమే తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విద్యుత్, అగ్నిమాపక, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారులను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కేటీఆర్ కోరారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# వందే మాతరం పాడకుంటే జైలు శిక్ష కరెక్ట్ కాదు: సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఉల్లంఘించదని తెలిపింది. వందేమాతరంలోని ఒకటి లేదా అన్ని చరణాలను పాడటానికి అభ్యంతరం తెలిపేవారిని శిక్ష?ర్హమైన పరిణామాలకు గురిచేయకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం పేర్కొంది. ఇక్కడ జాతీయ గీతం ఏమిటనేది వివాదాస్పదం కాదని, జాతీయ గీతం ఎలా ఉండాలి, అది రెండు చరణాలా లేదా నాలుగు చరణాలా అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయిస్తుందని ధర్మాసనం పేర్కొంది. అయితే ఆర్టికల్ 25, 26 (మత స్వేచ్ఛ)ను ఉల్లంఘించలేరు లేదా మనస్సాక్ష?కి విరుద్ధంగా వ్యవహరించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోలేరని స్పష్టం చేసింది. జాతీయ గీతంలోని ఒకటి లేదా అన్ని చరణాలను ఆలపించాలా వద్దా అనేది వ్యక్తి తన మనస్సాక్షి ప్రకారం నిర్ణయించుకోవచ్చని, అందుకు నిరాకరించినందుకు అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోరాదని ధర్మాసనం తెలిపింది. మత స్వేచ్ఛ, రాజ్యాంగబద్ధమైన సహనం, మౌనంగా అభ్యంతరం తెలిపే హక్కును సమర్థిస్తూ 1986లో 'బిజోయ్ ఇమ్మాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటికీ వర్తిస్తుందని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. చరిత్రను శ్రద్ధగా చదివిన ఎవరికైనా జాతీయ గీతం గురించి తెలిసి ఉంటుందని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుండే 'వందేమాతరం' జాతీయ గీతంగా ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే నిర్ధారణకు రావడానికి ఆచార వ్యవహారాలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. జనవరిలో హోంశాఖ జారీ చేసిన పరిపాలనా ఆదేశాలు, జూలైలో తదుపరి సర్క్యులర్‌తో కలిపి, జాతీయ గౌరవానికి అవమానాలను నివారించే (సవరణ) చట్టం, 2026ను సవాలు చేస్తూ ప్రముఖ కర్ణాటక గాయకుడు, రచయిత టి.ఎం. కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం నుండి కోర్టు స్పందన కోరింది.

# ఒప్పందాన్ని తిరస్కరిస్తే .. ఇరాన్‌ను నాశనం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఇరాన్‌తో ఒప్పందం కుదురుతుందని అంచనా వేస్తూనే, ఒకవేళ ఒప్పందాన్ని తిరస్కరిస్తే ఇరాన్‌ను నాశనం చేస్తామని బెదిరించారు. మంగళవారం ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ట్రంప్ ప్రసంగిస్తూ ఇరాన్‌కు రెండు ప్రత్యామ్నాయాలను సూచించారు. ఒకటి.. దేశాన్ని పునర్నిర్మించుకోవడానికి వీలు కల్పించే ఒప్పందం చేసుకోవడమా లేక అమెరికా సైనిక చర్యను కొనసాగించడమా తేల్చుకోవాలని హెచ్చరించారు. "నేను ఇస్లామిక్ రిపబ్లిక్‌ను త్వరగా నాశనం చేయాలా? లేక వారి మనుగడకు అవకాశం లేకుండా భవిష్యత్తు వైభవం లేదా తరాలపై ఆశ లేకుండా నరకానికి పంపాలా?" అని ట్రంప్ అన్నారు. అమెరికా సైనిక చర్యను ట్రంప్ సమర్థించడంతో ఇరాన్ ప్రతినిధులు వాకౌట్ చేశారు. దీంతో హాలులో కేవలం ఒక ప్రతినిధి మాత్రమే మిగిలినట్టు సమాచారం. అదే విధంగా "వారు ఒకప్పుడు మధ్యప్రాచ్యంలో పెత్తనం చెలాయించేవారు, కానీ ఇప్పుడు అలా లేరు" అని ఇరాన్‌ను ప్రపంచంలోనే ఉగ్రవాదా నికి ప్రధాన స్పాన్సర్‌గా ట్రంప్ అభివర్ణించారు. టెహ్రాన్‌తో ఒప్పందం కోసం వాషింగ్టన్ పదేపదే ప్రయత్నించిందని, కానీ ఇరాన్ ఆ ప్రయత్నాలను తిరస్కరించిందని చెప్పారు. టెహ్రాన్ తన క్షిపణి , డ్రోన్ సామర్థ్యాలను విస్తరిస్తోందని, అవి ఐరోపాకు ముప్పు కలిగించగలవని కూడా ట్రంప్ ఆరోపించారు. **ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ పిలుపు** టెహ్రాన్‌పై ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ ఆయా దేశాలను కోరారు . వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులను ఖండించినందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి ధన్యవాదాలు తెలిపారు. "ఇప్పుడు మనం ఒత్తిడిని కొనసాగించడంలో అంతే ఐక్యంగా ఉండాలి" అని ఆయన అన్నారు. హార్ముజ్ జలసంధి గుండా యూఎస్ నౌకాదళం 1 బిలియన్ బ్యారెళ్లకు పైగా చమురును రవాణా చేసిందని అన్నారు.

# అక్రమాస్తుల కేసులో నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో ఆయనకు ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. అలాగే యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట్‌లో నాలుగు ఓపెన్ ప్లాట్లతో పాటు విశాఖపట్నంలో 800 చదరపు గజాల ఓపెన్ ప్లాట్ గుర్తించామని చెప్పారు. అలాగే బ్యాంకు ఖాతాల్లో రూ.41లక్షలు, పోస్టాఫీసులో రూ.12 లక్షలు డిపాజిట్ల రూపంలో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇక ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో రూ.35 లక్షలు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.29.55 లక్షలు పెట్టుబడులు పెట్టినట్లు కనుగొన్నామని ఏసీబీ అధికారులు వివరించారు. దీంతో పాటు 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారమని ఏసీబీ అధికారులు తెలిపారు. జాగ్వార్, ఆడీ, టాటా నెక్సాన్ సహా 3 కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా వంటి నాలుగు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు గుర్తించారమని అన్నారు. సుమారు రూ.5 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు ఉన్నాయని కూడా చెప్పారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రకారం లక్ష్మీభాస్కర్ మొత్తం ఆస్తుల విలువ రూ.6.13 కోట్లు ఉంటుందని లెక్కించామని పేర్కొన్నారు. వివాదంలో ఉన్న ఓ ఫ్లాట్ కొనుగోలుకు రూ.1.30 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు తమ సోదాల్లో గుర్తించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అలాగే తన సన్నిహితులకు రూ.1.33 కోట్లు అప్పుగా లక్ష్మీభాస్కర్ ఇచ్చినట్లు గుర్తించామన్నారు. ఆయన అదనపు ఆస్తులపై వెరిఫికేషన్ కొనసాగుతోందని ఏసీబీ అధికారులు వివరించారు.

# దసరాకు కొత్త పింఛన్లు

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** చేయూత పథకం కింద కొత్త పింఛన్లను దసరాలోపు లబ్ధిదారులకు అందజేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్‌ను ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి దసరాలోపు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా చేయూత పథకంలోని అన్ని కేటగిరీలకు కాకుండా ఈ సారీ వితంతు, వికలాంగులు, గీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, డయాలసిస్, ఫైలేరియా బాధితులు అనే ఏడు రకాల వారికి మాత్రమే పింఛన్లను అందించనున్నారు.

# భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22 :** రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హైడ్రా, పోలీస్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్లు, ప్రధాన జంక్షన్లలో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

# ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు

**• విద్యార్థుల జీవితంలో యోగా, ధ్యానం నిత్య అలవాటుగా మారాలి: డాక్టర్ రోజ్ మేరీ**



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 22:** చౌటుప్పల్: "ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతిరోజూ యోగాను ఆచరిద్దాం.. ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం" అని చౌటుప్పల్ ప్రభుత్వ యునాని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రోజ్ మేరీ విద్యార్థులకు సూచించారు. 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని 'రేపటి భవిష్యత్తు కోసం ఆయుర్వేదం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా వాక్, యోగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా, ధ్యానం, వివిధ యోగా ఆసనాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ యోగాను అలవాటుగా చేసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని, ఒత్తిడిని నియంత్రించుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్ రోజ్ మేరీ వివరించారు. అనంతరం విద్యార్థులతో సూర్య నమస్కారాలు, తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం తదితర యోగా ఆసనాలను సాధన చేయించి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హేమలత, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఫార్మసిస్ట్ డి. సరిత, యోగా ఇన్‌స్ట్రక్టర్లు వి. ఝాన్సీ, పి. సాత్విక్, ప్రకృతి వైద్య నిపుణులు అశ్విన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి మల్లేష్ గౌడ్ ఆర్థిక భరోసా

**• అకాల మరణంతో కుటుంబానికి విషాదం..**

**ఇద్దరు ఆడపిల్లల చదువులకు అండగా ఉంటానని హామీ**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 22:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగారెడ్డిగూడెంలో నిరుపేద కుటుంబానికి చెందిన తీగల శేఖర్ గౌడ్ అకాల మరణంతో విషాదం నెలకొంది. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు మాత్రమే ఉండటంతో కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్పునూరి మల్లేష్ గౌడ్ మానవతా దృక్పథంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుని ఇద్దరు కుమార్తెల చదువులకు భవిష్యత్తులో కూడా తనవంతు ఆర్థిక సహకారం అందిస్తానని మల్లేష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పాగుల శ్రీశైలం గౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి, ఉప్పాగుల సురేష్ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, తొర్పునూరి బాల నరసింహ, ఉప్పాగుల అరుణ్ గౌడ్, తొర్పునూరి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీరా మంగ్యా నాయక్ తండాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**• అజ్మీర మంగ్యా నాయక్ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోతు శివలాల్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీరా మంగ్యా నాయక్ తండా గ్రామపంచాయతీలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలలో భాగంగా సపావట్ ఉమాచల. కళ్యాణ్ లక్ష్మి చెక్కును నెక్కొండ ఎమ్మార్వో వేముల రాజ్ కుమార్, ఆర్ ఐ హంస నరేందర్, గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు హుస్సేన్. భూక్య మోహన్ ల ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మిచెక్కును పంపిణీ చేయడం జరిగింది.

# అర్హులందరికీ కళ్యాణ లక్ష్మిచెక్కుల పంపిణీ

**• చెరువు ముందు తండా గ్రామపంచాయతీ**

**సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నెక్కొండ మండల ఎమ్మార్వో వేముల రాజకుమార్ ఆధ్వర్యంలో చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంగోత్ లాల్ సింగ్ కు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువు ముందు తండా మాజీ ఉపసర్పంచ్ భూక్య హరి లాల్, గుగులోత్ శ్రీనివాస్, మూడు జాన్య, అన్న బోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తెస్తానన్న మార్పు ఇదేనా..?
# రైతాంగానికి కష్టాలే మిగిలాయా!

**• యూరియా కోసం క్యూలైన్లు.. కరెంట్ కోతలు. పంట కొనుగోళ్లలో ఇబ్బందులు. రైతు సంక్షేమానికి తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: • బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఢిల్లీ మాధవరెడ్డి**



**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 22:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల జీవితాల్లో మార్పు వస్తుందని చెప్పి, ఆచరణలో మాత్రం అన్నదాతలను అనేక సమస్యల మధ్యకు నెట్టిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఢిల్లీ మాధవరెడ్డి విమర్శించారు. యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి, వ్యవసాయ విద్యుత్ కోతలు, పంటల కొనుగోళ్లలో జాప్యం వంటి సమస్యలు రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా ఢిల్లీ మాధవరెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ తెస్తానన్న మార్పు ఇదేనా? రైతుకు కష్టాలు.. **వ్యవసాయానికి సంక్షోభం** ఇదేనా ప్రజలకు ఇచ్చిన హామీల ఫలితం?" అని ప్రశ్నించారు. రైతుకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో లేకపోవడం, సాగుకు అవసరమైన విద్యుత్ సక్రమంగా అందకపోవడం వల్ల అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులు విద్యుత్ సరఫరా, తక్కువ వోల్టేజీ సమస్యలపై నిరసనలు చేపట్టినట్లు వార్తలు వెలువడ్డాయని పేర్కొన్నారు. **యూరియా కోసం క్యూలైన్లు ఎందుకు?** రైతులు సాగు పనుల్లో నిమగ్నమై ఉండాల్సిన సమయంలో యూరియా కోసం క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ఢిల్లీ మాధవరెడ్డి ప్రశ్నించారు. ఎరువుల సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. **కరెంట్ కోతలతో రైతులకు ఇబ్బందులు** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కరెంట్ కోతలు, తక్కువ వోల్టేజీ కారణంగా బోర్లు, మోటార్లపై ఆధారపడే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. "పంట చేతికి వచ్చే సమయంలో విద్యుత్ అందకపోతే రైతు పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టపోయే ప్రమాదం ఉంది. రైతుల పొలాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలి" అని ఢిల్లీ మాధవరెడ్డి డిమాండ్ చేశారు. **పంట కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వాలి** రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో కొనుగోలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడే జాప్యం, ఇతర సమస్యల కారణంగా రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. **మాటల్లో మార్పు.. చేతల్లో రైతు వ్యతిరేక విధానాలు** ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు.

# రైతుల కరెంట్ కోసం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కదం తొక్కారు

**• చౌటుప్పల్ విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా**

**• వ్యవసాయానికి అదనంగా రెండు గంటల విద్యుత్ ఇస్తామని అధికారుల హామీ**





**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 22:** వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతులకు న్యాయం చేయాలని నినదించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయానికి ప్రభుత్వం ప్రకటించిన మేరకు విద్యుత్ సరఫరా జరగడం లేదని ఆరోపించారు. విద్యుత్ కోతలు, సరఫరాలో అంతరాయాల కారణంగా బోర్లు, మోటార్లపై ఆధారపడుతున్న రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల పంటలను కాపాడాలంటే అవసరమైన సమయంలో నాణ్యమైన విద్యుత్ అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. **డీఈని లాగ్‌బుక్ వివరాలు అడిగిన కూసుకుంట్ల** వ్యవసాయానికి వాస్తవంగా ఎన్ని గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారో లాగ్‌బుక్‌లోని వివరాలను చూపించాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విద్యుత్ అధికారులను కోరారు. సరఫరాకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తామని అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయమైన విద్యుత్ అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో, ఇకపై అదనంగా రెండు గంటల విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు కూసుకుంట్ల తెలిపారు. **'కేసీఆర్ కట్టిన వ్యవస్థను సక్కగా నడిపితే సరిపోదా?'** కాంగ్రెస్ ప్రభుత్వంపై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శలు చేశారు. "కేసీఆర్ గారు ఏర్పాటు చేసిన విద్యుత్ వ్యవస్థను గతంలో సక్రమంగా నిర్వహించి రైతులకు 24 గంటల విద్యుత్ అందించాం. ఇప్పుడు అదే వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు సక్రమంగా నడపలేకపోతున్నది?" అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సరఫరా పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'అప్పుడు రెండు గంటల కరెంట్‌పై ప్రశ్నించారు.. ఇప్పుడు పరిస్థితి ఏమిటి?' బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరాపై ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం రైతులకు విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమాధానం చెప్పాలని కూసుకుంట్ల డిమాండ్ చేశారు. రైతుల పొలాలకు వాస్తవంగా ఎన్ని గంటలు విద్యుత్ అందుతున్నదో అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. విద్యుత్ సరఫరాలో కోతలు ఉంటే ముందుగానే రైతులకు సమాచారం ఇవ్వాలని, సరఫరా సమయాలను పారదర్శకంగా వెల్లడించాలని అన్నారు. **'రైతుల సమస్యలు పట్టించుకోవాలి'** మునుగోడు నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు. రైతులు కరెంట్ కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు అదనంగా రెండు గంటల విద్యుత్ సరఫరా జరుగుతుందా లేదా పరిశీలిస్తామని తెలిపారు. **ధర్నాలో భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు** ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుడు నర్రి నరసింహ, చౌటుప్పల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వార్తను కావాలంటే ఇంకా పదునైన రాజకీయ ధోరణితో, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేరు హెడ్డింగ్‌లోనే మరింత బలంగా కనిపించేలా మరో వెర్షన్‌గా కూడా రూపొందించవచ్చు.

# కస్నా తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగలి తండాలో వైద్య శిబిరం



**- వైద్య అధికారి డాక్టర్ రహేల తన్వీర్.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని కస్న తండా గ్రామ పంచాయతీ మండల తండా లో వైద్య శిబిరం నిర్వహించబడినది, ఈ కార్యక్రమంలో మంగలి తండా, గాజ్య తండ మరియు సూరిపల్లి పరిసర ప్రాంత తండా వాసులు కూడా పాల్గొని చికిత్సలు పొందినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రహేల తన్వీర్ మాట్లాడుతూ, ఈ యొక్క వాతావరణ పరిస్థితులలో మురుగునీటి కాలువలు, పాత కొబ్బరి బోండాలు, పాత టైర్లు, పాత కూలర్లలో నీటి నిలువలు ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండడంవల్ల డెంగ్యూ మలేరియా ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 93 మంది ప్రజలు చికిత్సలు పొందినారు. మరియు రక్తపూత నమూనా పరీక్షలు చేయడం జరిగింది. మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రహేల తన్వీర్ , పిహెచ్ఎన్ అన్నమేరి , ఏ ఎన్ ఎం సరోజ మరియు ఆశలు లక్ష్మి, సునీత, ప్రేమలత, కవిత, స్రవంతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామపంచాయతి కార్యాలయం లో నెక్కొండ మండలం చెన్నరావుపేట మండలాల లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణి పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతుతూ ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందచేయడమే మా బాధ్యత నిరుపేద కుటుంబలను ఆదుకునే ప్రభుత్వం అని అన్నారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట మండలానికి 56 చెక్కులు, నెక్కొండ మండలానికి 34 చెక్కులు కలిపి మొత్తం బి90 మంది లబ్ధిదారులకు సుమారు రూ.91 లక్షల విలువైన చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ నర్సంపేట మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, సోసైటీ చైర్మన్స్ చల్లా శ్రీపాల్ రెడ్డి, మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్ భూక్యా గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి,మండలం కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ స్థానిక నెక్కొండ తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ నెక్కొండ ఎంపీడీఓ యాసం లావణ్య చెన్నారావు పేట ఎంపీడీఓ పంచాయతీ సెక్రటరీ దయ్యాలా సదానందం జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్ లు చైర్మన్లు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా మణులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రపంచ రేబిస్ వల్ల అవగాహనా

- కుక్కలు మరియు ఇతర జంతువుల కాటు వల్ల కలిగే ప్రమాదాలు
- తీసుకోవలసిన జాగ్రత్తలు



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22:** ప్రపంచ రేబిస్, అవగాహన , వారోత్సవాలు:-22-09-2026 నుండి 28-09-2026, అవగాహన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ ప్రజలకు రేబిస్ వ్యాధి నివారణ, కుక్కలు మరియు ఇతర జంతువుల కాటు వల్ల కలిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని ప్రజలు తప్పక పాటించవలసిన జాగ్రత్తలు, కుక్క లేదా ఇతర జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు మరియు ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాలు శుభ్రంగా కడగాలి,గాయానికి పసుపు, మిరపపొడి, నూనె, మట్టి వంటి పదార్థాలు రాయకూడదు అని పేర్కొంటూ,జంతువు కరిచిన వెంటనే ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి/ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి అని పేర్కొంటూ ,వైద్యుల సూచన మేరకు రేబిస్ వ్యాక్సిన్ మరియు అవసరమైనప్పుడురేబిస్ఇమ్యూనోగ్లోబులిన్ తీసుకోవాలి అని, పెంపుడుకుక్కలకు క్రమంతప్పకుండా రేబిస్ టీకాలు వేయించాలని, వీధి కుక్కలను రెచ్చగొట్టకుండా, ముఖ్యంగా చిన్నపిల్లలు వాటికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అని,“రేబిస్‌ను నివారించవచ్చు జంతువు కరిచినప్పుడు వెంటనే చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు.” అని పేర్కొనడం జరిగింది

## కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

- వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భక్కి అశోక్




**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రాళ్ల బండి శివాని విహాము అయినందున ప్రభుత్వం ద్వారా కల్యాణ లక్ష్మి పథకం 1000,16 రూపాయలు గలచెక్కును ఆమె తల్లిదండ్రులైన రాళ్ల బండి తిరుమల -సదానందం లకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ.జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కీఅశోక్, నెక్కొండ మండల నాయకులు బొమ్మెర యాలాద్రి, కంది నరసింహారెడ్డి, వంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీదైన మనుషులు

నేనొక కమ్మని కవిత్వం రాయాలని
కలం తీశా కానీ !
కంపుకొడుతుంది లోన సిరా
కలం తాజాగా ఉందని
కాయిశుపడ్డా కానీ !
అది మేడిపండు ఫలితాన్ని
చూపింది నాకు నేనొక తియ్యని పాట
పాడాలనుకున్న కానీ !
చేదునిజాన్ని చూసి
నా గొంతు మూగబోయింది
నేనొక మధుర గీతాన్ని
వినాలనుకున్న కానీ !
మర్యాద తప్పిన మాటల్ని వింటున్న
ఖద్దరు దుస్తులు ధరిస్తే
ఖరీదైన మనుషులనుకున్న కానీ !
కసాయి మనసున్న
పిశాచాలు అనుకోలే
దేనికైనా ముందుంటానంటే
దేశోద్ధారకులనుకున్నా కానీ !
దేహాన్నే ఆశిస్తారు అనుకోలే
ఏదో చేస్తారని
ఆశపడ్డ కానీ !
ఇలా చేస్తారని
ఊ హించలేకపోయ

– (నోట్ :– శోభారెడ్డి హృదయ స్పందనతో)
– మీ రఘు బూర



# పెద్దనాగరం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు టీషర్టుల పంపిణీ





**తొలి అక్షరం/నర్సింహులపేట సెప్టెంబర్ 22:**
జెడ్పీహెచ్ఎస్ పెద్దనాగరం పాఠశాలలో 81 మంది విద్యార్థులకు రూ.16,000 విలువైన టీషర్టులను పంపిణీ చేసిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులు, బోడ్డితండాకు చెందిన బానోత్ కిషోర్‌కు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తరపున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన మాట్లాడుతూ.. బానోత్ కిషోర్ సేవా గుణం మరువలేనిదని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సికిందర్, లచ్చు, భూక్యా నాగేష్ నాయక్, నరసింహారెడ్డి, నామ వెంకటేశ్వర్లు, రాజు, మహేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి, బాలాజీ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీషర్టులను అందించిన దాత బానోత్ కిషోర్‌ను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువా, బొకేతో సత్కరించారు.

# నర్సింహులపేటలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**- చౌరస్తా విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో మహా అన్నదానం**



**తొలిఅక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 22:** నర్సింహులపేట మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. స్థానిక చౌరస్తా విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో గత నాలుగు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నర్సింహులపేట తహసీల్దార్ రమేష్‌బాబు, దాతలు, భక్త బృందం సభ్యులు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాతల సహకారంతో నిర్వహించిన మహా అన్నదానంలో మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.నర్సింహులపేటలో నాలుగు దశాబ్దాలుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిరంతరంగా నిర్వహిస్తూ భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న భక్త బృందాన్ని పలువురు అభినందించారు. ఉత్సవాల సందర్భంగా చౌరస్తా ప్రాంతంలో భక్తులతో సందడి నెలకొంది.అనంతరం తహసీల్దార్ రమేష్‌బాబును భక్త బృందం సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జీనుకల రమేష్, గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, అలవాల శ్రీనివాస్, రేఖ అనిల్, నిమ్మల శ్రీను,అభినయ్ యాదగిరి, జగదీష్, రమేష్, చౌడారపు శీను, విక్రం, బొల్లం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి శాస్త్ర చికిత్స అనంతరం వారిని పరామర్శించిన వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నాగారం గ్రామంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి శాస్త్ర చికిత్స అనంతరం ఇంటి కి వచ్చిన వారిని కలిసి వారి ఆరోగ్యం గురించి తెలుసుకోని అవసరం అయినా వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించి వారి కళ్లలో సంతోషం చూసి ఆనందం వ్యక్తం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఇంకా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న నెక్కొండ మండల బీజేపీ కార్యకర్తలు అంబాల సుధీర్ కుమార్ అడ్వకేట్, నిస్వార్ధంగా ప్రజల కోసం సేవ చేస్తున్న గోగుల రాణప్రతాప్ రెడ్డి ని ఆదరించాలని ముందు భవిష్యత్తులో నెక్కొండ మండల కేంద్రంలో ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. బీజేపీ అధ్యక్షులు నాయిని అనుష అశోక్, బీజేపీ మండల బీసీ నాయకులు జమ్ముల సుధాకర్, మండల కార్యదర్శి కొయ్యడ అనిల్ కుమార్, ఇండ్ల ఏకాంబరం, గ్రామ బూత్ అధ్యక్షులు బొడ్డు యాదగిరి, సమ్మెట యాదగిరి, ఉపేందర్ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్థివాదేహానికి పూల మాల వేసి ఆర్థిక సహాయం

**- చేసిన లావుడియా వాగ్య నాయక్ తండా సర్పంచ్ భూక్యా బాజు -మిట్టు నాయక్.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లావుడ్యా వాగ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గోల్య తండా లో బట్టు శ్రీనివాస్ కుమారుడు బట్టు రాఘవేంద్ర అనారోగ్యం తో మరణించగా వారి పార్థివాదేహానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన లావుడ్యా వాగ్య నాయక్ తండా సర్పంచ్ భూక్యా బాజు -మీట్టు నాయక్, ఉపసర్పంచ్ బోడ బీమన్నా,వార్డ్ సభ్యులు రజిత రవి.చిట్టి రవి.మమత రాకేష్.సీనియర్ నాయకులు భూక్యా చిట్టీ బాబు జవహర్ లాల్ పుల్య భూక్యా విజన్ నాయక్ సామ్య తదితరులు పార్థివాదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# కొమ్మారెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రధమ వర్ధంతి హాజరై శ్రద్ధాంజలి ఘటించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన కొమ్మారెడ్డి రాంగోపాల్ రెడ్డి సంవత్సరికం కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మాజీ సహకార సంఘ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, రామాలయం కమిటీ సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, వజ్రాల వెంకట్ రెడ్డి,బండారు పెళ్లి చెంచరావు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు ఇబ్బందులు లేకుండా పెన్షన్లు మంజూరు చేయాలి

**● దరఖాస్తు గడువును అక్టోబర్ 1 వరకు పొడిగించాలి: తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం**



**తొలిఅక్షరం/మహబూబాబాద్, సెప్టెంబర్ 22:** కల్లు గీత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అనుమతులు మంజూరు చేసి, వారి జీవనోపాధికి ప్రభుత్వం అండగా నిలవాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. అర్హత ఉన్న ప్రతి కల్లు గీత కార్మికుడికి పెన్షన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్ కోరారు.రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో మండల ఎక్సైజ్ శాఖ, పంచాయతీ కార్యదర్శుల ద్వారా కల్లు గీత కార్మికులు పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. అయితే కొన్ని ప్రాంతాల్లో దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన విషయంలో సరైన స్పందన లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన కార్మికులు ప్రభుత్వ పథకానికి దూరం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించి, ఎలాంటి కొర్రీలు లేకుండా అర్హులైన ప్రతి కల్లు గీత కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలని గండి వీరేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పెన్షన్ల దరఖాస్తులకు సెప్టెంబర్ 25 వరకు ఉన్న గడువును గీత కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అక్టోబర్ 1వ తేదీ వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. గడువు పొడిగించడం ద్వారా ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన గీత కార్మికులకు అవకాశం కల్పించాలని అన్నారు."కల్లు గీత కార్మికులకు పెన్షన్ హక్కు మాత్రమే కాదు.. అది వారి గౌరవానికి సంబంధించిన అంశం. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి కార్మికుడికి న్యాయం చేయాలి" అని గండి వీరేందర్ గౌడ్ కోరారు.

# కాలువలో ఆవు.. నీరు లేక తప్పిన ముప్పు

**● కాలువలో పడి ఆవుకు గాయాలు.. అధికారులపై రైతుల ఆగ్రహం ● మెట్లు లేని కాలువ.. ప్రమాదంలో మూగజీవాలు**

**తొలి అక్షరం/ఏన్కూర్ సెప్టెంబర్ 22:** మండల కేంద్రం పరిధిలోని సీతారామ లింకు కాలువ ప్రమాదాలకు నెలవుగా మారుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేపల్లెవాడఇమామ్‌నగర్ గ్రామాల మధ్య పొలాల సమీపంలోని కాలువలో రేపల్లెవాడ గ్రామానికి చెందిన రైతు గోసు రామకృష్ణకు చెందిన ఆవు ప్రమాదవశాత్తు పడిపోయి గాయాలపాలైంది. ఈ ఘటనలో ఆవు రెండు కొమ్ములు, నడుము ప్రాంతంలో గాయాలైనట్లు రైతు తెలిపారు.ఆవు కాలువలో పడిన సమయంలో నీటి ప్రవాహం లేకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అదే సమయంలో కాలువలో నీరు ప్రవహించి ఉంటే ఆవు నీటిలో కొట్టుకుపోయి మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉండేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నీరు లేకపోవడంతో స్థానికులు వెంటనే స్పందించి ఆవును కాలువ నుంచి బయటకు తీసుకువచ్చారు. అయితే భవిష్యత్‌లో కాలువలో నీరు ప్రవహిస్తున్న సమయంలో ఇలాంటి ఘటనలు జరిగితే పరిస్థితి తీవ్రంగా మారే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు.కాలువకు ఇరువైపులా ప్రమాదాల నివారణకు అవసరమైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం





చేస్తున్నారు. కాలువలోకి దిగేందుకు, బయటకు ఎక్కేందుకు అనువుగా మెట్లు ఏర్పాటు చేయకపోవడంతో పశువులు, రైతులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పొలాలకు వెళ్లే రైతులు, పశువులు కాలువ పరిసరాల్లో సంచరిస్తుండటంతో ఏమాత్రం అదుపుతప్పినా కాలువలో పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.కాలువ నిర్మాణం పూర్తయినప్పటికీ భద్రతకు సంబంధించిన అంశాలను అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో రక్షణ గోడలు లేకపోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, అవసరమైన చోట్ల దిగేందుకు మెట్లు లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు పొంచి ఉందని తెలిపారు.గతంలో కూడా ఇదే కాలువలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు పడిపోయిన ఘటన చోటుచేసుకుందని రైతులు గుర్తుచేశారు. అప్పట్లోనే అధికారులు కాలువ పరిస్థితిని పరిశీలించి తగిన రక్షణ చర్యలు చేపట్టి ఉంటే ప్రస్తుతం ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావని అంటున్నారు. వరుస ఘటనలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలువ పరిసరాల్లో రైతులు, పశువులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, ఇలాంటి ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని రైతులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సీతారామ లింకు కాలువను పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో రక్షణ గోడలు, మెట్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాలువలో నీటి ప్రవాహం ఉన్న సమయంలో మనుషులు, పశువులు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలి: ఎస్సై బానోత్ వెంకన్న



**తొలిఅక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 22:** వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా నిర్వహించాలని నర్సింహులపేట ఎస్సై బానోత్ వెంకన్న సూచించారు. ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని కోరారు.నిమజ్జన సమయంలో డీజేలు వినియోగించరాదని, శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలోగా త్వరగా పూర్తి చేసి పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు. ప్రజలు, యువత సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలకు 5000 రూపాయల విలువైన 2ML సిరంజీల అందజేత

**తొలి అక్షరం/ఏన్కూర్ సెప్టెంబర్ 22:** ఏన్కూర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు సిరంజీలు కొరత ఉన్నదని తెలుసుకున్న ఏన్కూర్ మెడికల్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 2 ML, సిరంజీలు 20 బాక్సులు, 5000 రూపాయలు ఖరీదైన బాక్సులను ప్రభుత్వ వైద్యాధికారి నంద్యాల బాలకృష్ణ గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరరావు, సీనియర్ =ఫీూ డాక్టర్ కోపెల రామారావు, మెడికల్ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులు పాలెపు పాపారావు, షేక్ హుస్సేన్ ఉద్దీన్, బి మోహన్, షేక్ పెంటు సాహెబ్, ఆర్ శివ , సీనియర్ ప్రాక్టీషనర్ భస్మాంగి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల వెంకటరమణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ గారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో గత కొన్ని రోజుల నుండి సిరంజీలు లేక వచ్చిన పేషెంట్లకు వైద్యం అందించడం కష్టంగా ఉందని ఆ విషయాన్ని ఏన్కూర్ మెడికల్ అసోసియేషన్ తెలియజేయడం



జరిగిందని వారు మాకు ఈరోజు 5000 రూపాయలు విలువైన సామాగ్రిని అందజేశారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# శ్రీ గణేష్ బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం

**- భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**తొలి అక్షరం/పెద్దవంగర;సెప్టెంబర్ 22:** మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామం లోని శ్రీ గణేష్. బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.భక్తులకు యూత్ సభ్యులు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు..ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ముత్తినేని సోమన్న.యూత్ సభ్యులు బొల్లు గణేష్. శివ. పల్లె మల్లేష్. రాకేష్. దేవయ్య. మద్దెల కావేష్. బొల్లు బీరన్న. సోమయ్య. వీరన్న. ఉపసర్పంచ్ ఎర్రగొర్ల రమేష్.రామరాజు. షతిషు.నాయకులు ముతేనేని శ్రీనివాస్. మల్లికార్జున చారి. శ్రీనివాస్. నవీన్. కుమార్ కేశబోయిన యాకయ్య. సాయి. వెంకన్న.భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల నిర్వాహకులకు ఘన సత్కారం...

**ఉత్తమ గణపతి మండపాలకు బహుమతుల ప్రదానం**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని,సీపీ శ్వేతా ఐ పి ఎస్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ మహానగర గణపతి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో ఉత్తమ మట్టి గణపతుల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి,పోలీస్ కమిషనర్ శ్వేత ఐ పి



ఎస్...పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రతిష్ఠించిన మండపాల నిర్వాహకులను వారు అభినందించారు.ఉత్తమ మట్టి గణపతుల విభాగంలో మడికొండ కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్‌కు మొదటి బహుమతి,వరంగల్ రాంకీ విలాస్ గజానన మండలికి రెండో బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా రేపు నగరంలో నిర్వహించనున్న గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా,సమన్వయంతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.మండపాల నిర్వాహకులు నిర్ణయించిన సమయానికి నిమజ్జనానికి బయలుదేరి,పోలీస్ శాఖ సూచించే మార్గాల్లో ప్రయాణించాలని కోరారు.నిమజ్జన ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేలా నిర్వాహకులు సహకరించాలని భక్తులు,యువత క్రమశిక్షణ పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతంగా ముగించాలని సూచించారు.

# జర్నలిస్ట్ ఐలయ్య కుటుంబానికి బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/ పెద్దవంగర; సెప్టెంబర్ 22:** మండలం లోని గంట్లకుంట్ల గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు చింతల ఐలయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ, కొడకండ్ల సభ్యులు ముందుకు వచ్చారు. "మేమున్నామంటూ" కుటుంబానికి భరోసా కల్పిస్తూ రూ.46,000 (నలభై ఆరు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా చింతల ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన సొసైటీ సభ్యులు, వారికి ఆర్థిక సహాయాన్ని అందించి, ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన దాతలను కుటుంబ సభ్యులు అభినందిస్తూ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆర్థిక సహాయాన్ని అందించిన వారిలో మదూర్ నర్సిరెడ్డి, గంగిరెడ్డి, రాజిరెడ్డి, రఘురాం రెడ్డి, అల్లాజీ చారి, మాధవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, మంద్ల రమేష్ (ఎమ్మార్పీఎస్), లాయర్ అశోక్, అందె యాకయ్య (మేస్త్రి), మైలపాక అంజి తదితరులు ఉన్నారు.కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులకు, దాతలకు చింతల ఐలయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అచేట్స్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణపయ్య నిమజ్జనోత్సవం



**మంగళవారం వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు రాము పంతులు**

**నవరాత్రుల వేడుకల్లో అలరించిన డ్యాన్స్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**జై గణేష్ నినాదాలు, డప్పు వాయిద్యాలతో మార్మోగిన నిజాంపేట్ పురవీధులు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 22:** నిజాంపేట్: అచేట్స్ యూత్ ఆధ్వర్యంలో నిజాంపేట్‌లో




గణపయ్య నిమజ్జనోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడిని నిమజ్జనానికి తరలించే సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిమజ్జనానికి ముందు అర్చకులు రాము పంతులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, మహామంగళహారతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గణపయ్యను శోభాయాత్రగా తరలించగా యువత, చిన్నారుల డ్యాన్స్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల మోతలు, 'గణపతి బప్పా మోరియా', 'జై గణేష్' నినాదాలతో నిజాంపేట్ పురవీధులు మార్మోగాయి. రంగురంగుల గులాల్ చల్లుకుంటూ యువత ఉత్సాహంగా పాల్గొనగా, కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో గణపయ్యకు వీడ్కోలు పలికారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి...

● బిఆర్ఎస్ నాయకులు రామరాజు యాకన్న



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22:** ప్రజలు సుఖసంతోషాలతో జీవించే విధంగా గణనాథుడు చూడాలని బిఆర్ఎస్ నాయకులు రామరాజు యాకన్న మొక్కులు చెల్లించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని 20వ వార్డు పత్తిపాకలో అన్నదాన నిరవధిక కార్యక్రమంలో భాగంగాఅన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రామరాజు యాకన్న మాట్లాడుతూ దేవుడి దయవలన నాకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వలన ఎంతో ఆనందాన్నిస్తోందని. అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాగరాజు మంజుల శ్రీను వెంకటేష్ పవన్ సరితా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో గణేష్ పూజా కార్యక్రమంలో ఎస్కే చాంద్‌కు ఘన సన్మానం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 22;** రామన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ పూజా కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ ను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, హిందూ–ముస్లిం భాయిభాయ్ అనే భావంతో మత సామరస్యాన్ని పెంపొందిస్తున్నందుకు గాను ఆయనను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్కే చాంద్ మాట్లాడుతూ.. అందరి పండుగలను కలిసి జరుపుకోవడమే తెలంగాణ సంస్కృతి అని, గణేష్ ఉత్సవ కమిటీ తనను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆ గణనాథుని కరుణాకటాక్షాలు నియోజకవర్గంలోనీ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి

● కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ● షాద్‌నగర్ పట్టణంలోని పలు వినాయక మండపాల్లో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 22:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ పట్టణంలోని పలు వినాయక మండపాలను కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. గణనాథుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.నియోజకవర్గంలో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను ఆమె అభినందించారు.గణనాథుడి కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## చదువుకున్న యువకుడు ప్రకృతి వైపు... ఎద్దు గానుగ నూనెతో ఆరోగ్య సేవ

● సమాజంలో అవగాహన కోసం సాయి కృషికి అభినందనలు : ఎస్కే చాంద్




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 22 :** డిగ్రీలు చదివి ఉద్యోగాల వెంట పడకుండా సమాజంలో ఆరోగ్యంపై అవగాహన కలిగించడం కోసం సహజసిద్ధంగా ఎద్దు గానుగ నూనెను తయారు చేస్తున్న యువకుడు ఆవుల సాయికుమార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ అభినందించారు.రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లిూా ఎద్దు గానుగ నూనె స్టాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్కే చాంద్ మాట్లాడుతూ.. నేటి యువత కెమికల్ తో కూడిన రిఫైన్డ్ ఆయిల్ వాడి అనారోగ్యం పాలవుతున్న తరుణంలో, చదువుకున్న యువకుడు ఆవుల సాయి సొంతంగా ఎద్దు గానుగ ఏర్పాటు చేసి 100% స్వచ్ఛమైన కానుగ, నువ్వుల, వేరుశనగ, కొబ్బరి నూనెలను అందించడం అభినందనీయమన్నారు.రామన్నపేట ప్రజలు ఇలాంటి యువ వ్యాపారవేత్తలను ఆదరించి, ఆరోగ్యకరమైన నూనెలను వాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు జెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం జరిగేలా పోరాటం - చలో యాదగిరిగుట్టకు తరలిరండి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 22 :** తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా ఈ నెల 27న తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో యాదగిరిగుట్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ పత్రికను ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రాణాలర్పించి, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశం ఉద్యమకారుల సంక్షేమం, 250 చదరపు గజాల స్థలము 25వేల రూపాయల పింఛన్ వారికి ఇచ్చిన హామీల అమలు కోసమే ఈ యాదగిరిగుట్ట కార్యక్రమం తలపెట్టామన్నారు. ఉద్యమకారులంతా పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఎస్కే చాంద్, బందెల రాములు, రెబ్బాసు రాములు, మండల అధ్యక్షులు నోముల శంకర్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, మండల నాయకులు చిందం లింగయ్య, గొలుసుల ప్రసాద్, మర్రి పరమేష్, ఏలూరి రవి, ఎండి అజార్, యాదాసు లక్ష్మణ్, ఆవుల నరేందర్, నంగునూరి విజయ్, బోయ సైదులు, కైరంకొండ సంతోష్, డాక్టర్ నకిరేకంటి అశోక్, డాక్టర్ కొండ మల్లేష్ గౌడ్, మందడి రవీందర్ రెడ్డి, మధ్యగల నర్సింహ, నక్క శంకరయ్య, ఎండి ఇమామ్, గడ్డం యాదగిరి, నర్రా అందాలు, శివరాత్రి లక్ష్మమ్మ, భీంపాక ఉమా, వంగాల యాదయ్య, జెట్టి శివప్రసాద్, ఆవుల లక్ష్మీనారాయణ, గర్దాస్ కరుణాకర్, రాస వెంకటేశం, లెంకల సత్యం, ఆళ్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మేనమామ మృతి - నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 22:** రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్త నర్సిరెడ్డి మేనమామ పోలు పాపిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్ మోహన్ ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి , సింగిల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి , జనకల ప్రభాకర్ గంగుల రాజిరెడ్డి , రామిని రమేష్ ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ధైద రవీందర్



**తొలి అక్షరం /రామన్నపేట సెప్టెంబర్ 22:** నార్కట్ పల్లి మండలంలోని వివేరా హోటల్ లో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి, పెండింగ్ లో ఉన్న రోడ్ల పనుల గురించి చర్చించినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల ఉషయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, రెమిడాల లింగస్వామి యాదవ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా సమితికి "ఆదర్శ గణపతి" ప్రత్యేక బహుమతి




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** నగరంలోని కాళోజీ కళా మందిరంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకల బహుమతి వితరణ కార్యక్రమంలో హనుమకొండ కెఎల్ఎన్ రెడ్డి కాలనీలోని శ్రీరామకృష్ణ సేవా సమితి ప్రతిష్టించిన వీణా సహిత మట్టి వినాయకుడికి "ఆదర్శ గణపతి" ప్రత్యేక బహుమతి లభించింది.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక స్పృహతో నిర్వహించిన ప్రత్యేక పూజలు,సనాతన సాంప్రదాయాల ప్రతిబింబం,ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ కమిటీ సభ్యుల మనస్సులను గెలుచుకున్నాయి.పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తిభావం,సామాజిక బాధ్యతను పెంపొందించేలా సాగిన ఈ వేడుకలు ఉత్సవ కమిటీ ప్రత్యేక మన్ననలు పొంది,ఈ అవార్డుకు ఎంపికయ్యాయి.ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...ఈ ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు,సేవా సమితి ప్రతినిధులకు,మాతాజీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు

## 51 అడుగుల భారీ మట్టి వినాయకుడిని దర్శించుకున్న హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ ఎల్లమ్మ బజార్‌లో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన 51 అడుగుల భారీ మట్టి వినాయక మండపాన్ని హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించారు.ఉత్సవ నిర్వాహకులు సంజీవ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణను చాటేలా ఇంతటి భారీ మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.లంబోదరుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆకాంక్షించారు.

## టిజేజేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గుగులోత్ భావుసింగ్ నాయక్

● ఏకగ్రీవంగా నియామకం.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి




**తొలి అక్షరం /ఏన్కూర్ సెప్టెంబర్ 22:** తెలంగాణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ టిజేజేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గార్లఒడ్డుకు చెందిన గుగులోత్ భావుసింగ్ నాయక్ నియమితులయ్యారు. ఆయనను టిజేజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తొంగరి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా నియమించారు.ఈ సందర్భంగా గుగులోత్ భావుసింగ్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. తనపై రాష్ట్ర కమిటీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ టిజేజేఏసీను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని గుగులోత్ భావుసింగ్ నాయక్ పేర్కొన్నారు.

## యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**తొలి అక్షరం :వలిగొండ సెప్టెంబర్ 22:** వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని యువసేన యూత్ ఆధ్వర్యంలో విగ్నేషుని సన్నిధిలో మంగళవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, బొడ్డు వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు, కుల పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..



# శివపుత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ వేడుకలు..

**విగ్రహ దాత, మహా అన్నదాత కిషోర్**

**రాజీవ్ గాంధీ నగర్ రోడ్ నంబర్ 12లో 11 ఏళ్లుగా కొనసాగుతున్న వేడుకలు**

**మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది.. కిషోర్**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 22:** హైదరాబాద్: రాజీవ్ గాంధీ నగర్ రోడ్ నంబర్ 12లో శివపుత్ర యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత 11 సంవత్సరాలుగా యూత్ సభ్యులు గణనాథుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది గణేష్ విగ్రహాన్ని కిషోర్ దాతగా అందించగా, మంగళవారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి కూడా కిషోర్ దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కాలనీవాసులు, భక్తులందరూ ఐక్యంగా పాల్గొని గణేష్ వేడుకలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు శివ, శ్రీనాథ్, ప్రేమ్, శివ, మనోజ్, చరణ్, కిషోర్, కార్తీక్, బన్నీ, ప్రభు, సాయి, వెంకట్, శివ, అశోక్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమంలో ప్రసాదాన్ని స్వీకరించారు.

# గణనాథుని దీవెనలు... సర్వజనులకు శుభాలు

**మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం**

**ఆశా కాలనీలో గణనాథునికి ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్**

**కార్యక్రమంలో 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇంజమూరి గోపాల్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 22:** శివపార్వతుల ముద్దుల తనయుడు, విఘ్న వినాయకుడు, గజముఖ గణపతి దీవెనలతో సర్వజనులకు సకల శుభాలు కలుగుతాయని మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 24వ వార్డులో గల ఆశా కాలనీలో వినాయక మండపం వద్ద భాద్రపద శుద్ధ చవితి నుంచి ప్రారంభమైన పూజా కార్యక్రమాలలో భాగంగా సోమవారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇంజమూరి గోపాల్ లు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కాలనీ వాసులైన యెన్నెం కరుణాకర్ రెడ్డి, స్వాతి రెడ్డి దంపతులు గణనాథునికి నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, గణనాథుని ఆశీస్సులతో సర్వజనులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సర్వ సంపదలతో ఎలాంటి కష్టనష్టాలు లేకుండా విజయ తీరాల వైపు పయనించాలని ఆకాంక్షించారు. **ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆశ కాలనీలోని వినాయక విగ్రహ మండపం వద్ద కాలనీ వాసులు సోమవారం రాత్రి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని భక్త జనులందరూ పాల్గొని గణనాథుని పూజ కార్యక్రమానికి మరియు దర్శనానికి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ గణనాథుని ఆశీస్సులు మెండుగా లభించాలని ఆకాంక్షించారు.

# డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ టాప్

**• జాతీయ స్థాయిలో మెరిసిన ఈగల్ ఫోర్స్ • కేంద్రం నిర్దేశించిన 7ప్రధాన అంశాల్లో 80శాతం పైగా మార్కులు • హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పురస్కారం అందుకున్న డైరెక్టర్ సందీప్ శాండిల్య • ఈగల్ ఫోర్స్ బృందాన్ని అభినందించిన డీజీపీ సీవీ ఆనంద్**







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్ 22:** మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిపై తెలంగాణ పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటుకుంది.డైరెక్టర్ సందీప్ శాండిల్య నేతృత్వంలోని తెలంగాణ ఈగల్ ఫోర్స్ చేపట్టిన సమర్థవంతమైన దర్యాప్తు, నిరోధక చర్యలకు కేంద్రం అత్యున్నత గుర్తింపునిచ్చింది.మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22,23 తేదీల్లో నిర్వహిస్తున్న మూడో జాతీయ స్థాయి యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ అధిపతుల సదస్సులో ఈ ప్రశంసా పూర్వక పురస్కారాన్ని అందజేశారు. దేశవ్యా ప్తంగా డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టే వ్యూహాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం, దర్యాప్తు సామర్థ్యం పెంపుపై ఈ సదస్సులో చర్చిస్తున్నారు. **ఏడు అంశా ల్లో ఆల్ రౌండ్ ప్రదర్శన:** కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్దేశించిన ఏడు కీలక ప్రామాణిక అంశాల్లో తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఏకంగా 80 శాతానికి పైగా మార్కులు సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచింది. **ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్: క్షేత్రస్థాయి సమాచార సేకరణలో వేగం.** సింథటిక్ డ్రగ్స్ నియంత్రణ: ప్రాణాంతక కెమికల్ డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం. ప్రాసిక్యూషన్ విధానం: లీగల్ సెర్చ్, జ్యుడీషియల్ అనాలిసిస్, సాక్షుల రక్షణకు ప్రత్యేక సెల్స్. డిమాండ్,హార్మ్ రిడక్షన్: వినియోగాన్ని తగ్గించే పునరావాస, అవగాహన చర్యలు. కోఆర్డినేషన్, కెపాసిటీ బిల్డింగ్: అంతర్రాష్ట్ర సమన్వయం, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ. రిసెర్చ్,అనాలిసిస్: డ్రగ్స్ నెట్‌వర్క్‌ల సమగ్ర విశ్లేషణ. అడ్మినిస్ట్రేషన్ & లాజిస్టిక్స్: పరిపాలనా సదుపాయాల బలోపేతం. **జిల్లాల వారీగా డీజీపీ ఆకస్మిక పర్యవేక్షణ:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు డీజీపీ సీవీ ఆనంద్ అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చారు. స్వయంగా జిల్లాల్లో పర్యటిస్తూ ఎస్పీలు, యూనిట్ అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహించారు. క్షేత్రస్థాయి నుంచి నెట్‌వర్క్‌ల రట్టు వరకు అధికారులను సమన్వయం చేస్తూ కఠిన చర్యలు తీసుకునేలా మార్గదర్శనం చేశారు.డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా భవిష్యత్ తరాలను,మన పిల్లలను కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. మాదకద్రవ్యాల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. జాతీయ స్థాయిలో ఈగల్ ఫోర్స్‌కు దక్కిన గుర్తింపు వెనుక శ్రమించిన అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా ను. -సీవీ ఆనంద్, తెలంగాణ రాష్ట్ర డీజీపీ **సైబర్ క్రైమ్,యాంటీ నార్కోటిక్స్‌లో దేశంలోనే నెంబర్1:** తెలంగాణ పోలీస్ శాఖ రెండు కీలక విభాగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి తన ప్రత్యేకతను చాటుకుంది. సైబర్ నేరాల నియంత్రణ, మాదక ద్రవ్యాల (యాంటీ నార్కోటిక్స్) కట్టడిలో అత్యుత్తమ పనితీరుతో దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మిగిలిన విభాగాల్లోనూ మెరుగైన ర్యాంకులు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు డీజీపీ తెలిపారు. కొత్త జాతీయ నేర చట్టాల సమర్థవంతమైన అమలు, ఐసీజేఎస్, సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వ్యవస్థల్లో పనితీరును మరింత మెరుగుపరచేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.

# మల్కాజ్‌గిరిలో మత్తు ముఠా గుట్టురట్టు

**• 23 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏ స్వాధీనం • ఇద్దరు నిందితుల అరెస్ట్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్22:** సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో మత్తు పదార్థాలను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టును మల్కాజ్‌గిరి ఎస్ఓటీ, మల్కాజ్‌గిరి పోలీసులు రట్టు చేశారు. రూ. 2.76 లక్షల విలువైన 23 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏ రసాయన మత్తు పదార్థంతో పాటు రికవరీ చేసిన వస్తువులను స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను కటకటాల్లోకి నెట్టారు. **రైల్వే స్టేషన్ సమీపంలో చాకచక్యంగా పట్టుబడి..** పోలీసుల కథనం ప్రకారం..రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన (28, రాపిడో డ్రైవర్, రాణిగంజ్) సులభంగా డబ్బులు సంపాదించడానికి డ్రగ్స్ సరఫరాదారుగా మారాడు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన వ్యక్తి ప్రధాన నిందితుడి నుంచి ఎమ్‌డీఎమ్‌ఏను తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో కస్టమర్లకు విక్రయిస్తున్నాడు.ఈ క్రమంలో బోవెన్‌పల్లికి చెందిన వ్యక్తి (45, కేటరింగ్ వర్కర్) వినియోగదారుడికి డ్రగ్స్ అందించేందుకు ప్రణాళిక వేశాడు. పక్కా సమాచారం అందుకున్న మల్కాజ్‌గిరి ఎస్ఓటీ, మల్కాజ్‌గిరి పోలీసులు సెప్టెంబర్ 21 మధ్యాహ్నం మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ సమీపంలోని వేప చెట్టు వద్ద కాపుకాసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ను తనిఖీ చేయగా పాలిథిన్ కవర్లలో దాచి ఉంచిన 23 గ్రాముల నిషేధిత ఎమ్‌డీఎమ్‌ఏ లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న సొత్తు ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్ 23 గ్రాములు, నగదు రూ. 5,600, మొబైల్ ఫోన్లు 2, మొత్తం విలువ సుమారు రూ. 2,76,000 లుగా ఉంటుంది. **మరొక ఇద్దరు పరారీ:** ఈ కేసులో ప్రధాన సరఫరాదారుడు (జోధ్‌పూర్, రాజస్థాన్) మరొక డ్రగ్ వినియోగదారుడు (కోకాపేట్) పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.వారిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు వేగవంతం చేశారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ పర్యవేక్షణలో ఎస్ఓటీ డీసీపీ కె. మనోహర్, మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ చాంబర్‌లైనీ శ్రీధర్,ఐపీఎస్, ఎస్ఓటీ అదనపు డీసీపీ ఎం.డి. షాకీర్ హుస్సేన్ల మార్గదర్శకత్వంలో ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించబడింది. సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని తుడిచిపెట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ సరఫరా లేదా వినియోగంపై సమా చారం తెలిస్తే వెంటనే పోలీసులకు సహకరించాలని అధికారులు ప్రజలను కోరారు.

# ఎక్సైజ్ కమిషనర్ అవినీతి చేష్టలతో ప్రభుత్వం అప్రతిష్ట పాలు

**కోర్టును తప్పుదోవ**

**పట్టించిన అధికారులను వెనకేసుకొస్తున్న కమిషనర్**

**విచారణ పూర్తికాకముందే తిరిగి యధాస్థానం ఎలా కేటాయిస్తారు?**

**ఫోర్జరీ సంతకాల కేసులో రూ. కోట్లు దండుకున్న కమిషనర్**

**త్వరలోనే హరికిరణ్ మరో అవినీతి కుంభకోణాన్ని బయటపెడతాం**

**బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 22:** తెలంగాణ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అవినీతి చేష్టలతో ప్రభుత్వం తీవ్ర అప్రతిష్ట పాలు అవుతుందని బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు.మంగళవారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ అవినీతి బాగోతాలు రోజుకొక్కటి బయటపడుతున్నాయని అన్నారు.ఇటీవలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గంజాయి ఫోర్జరీ కేసు వ్యవహారంలో ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ పెద్ద ఎత్తున చేతివాటం ప్రదర్శించాడని విమర్శించారు.దాదాపు రూ. కోటి లంచం తీసుకొని ఫోర్జరీ సంతకాలు చేసిన అధికారులపై నామమాత్రపు చర్యలు తీసుకున్నాడని, భద్రాచలం సీఐని సస్పెండ్ చేసి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డిని మాత్రం అటాచ్ చేశారని, ఫోర్జరీ సంతకాల వ్యవహారంలో విచారణ పూర్తి కాకముందే మళ్ళీ శ్రీనివాస్ రెడ్డికి తిరిగి కొత్తగూడెం పోస్టింగ్ ఏ విధంగా ఇచ్చారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఫోర్జరీ చేయడమే కాకుండా న్యాయస్థానాన్ని సైతం తప్పుదోవ పట్టించిన అధికారులపై వెంటనే ఫోర్జరీ కేసు నమోదు చేయాలని, అదేవిధంగా త్వరితగతిన విచారణ పూర్తి చేసి, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఫోర్జరీ వ్యవహారంపై త్వరలో హైకోర్టులో పిటిషన్ వేస్తామని, రెండు మూడు రోజుల్లో కమిషనర్ హరి కిరణ్ మరో రూ.14 కోట్ల అవినీతి కుంభకోణాన్ని బయటపెడతామని అన్నారు.తీవ్ర అవినీతిలో కూరుకుపోయిన ఆయనకు రాష్ట్రం నుంచి సాగనంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు శ్రీధర్, సిద్దార్థ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ బ్యాంక్‌ను నిస్వార్థంగా నడిపిస్తున్నా

**రక్తాన్ని అమ్ముకుంటున్నాడు అనే ఆరోపణలపై చిరంజీవి ఘాటు స్పందన**




తన సినీ ప్రస్థానంలో 48 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 'మెగా యూత్ ఫోర్స్ ఫ్యాన్స్ మీట్'లో మెగాస్టార్ చిరంజీవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా, తనపై, చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌పై గత కొంతకాలంగా ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారాలు, నిందలపై ఆయన అత్యంత తీవ్రస్థాయిలో స్పందించారు. దశాబ్దాలుగా ఎంతో పవిత్రంగా, నిస్వార్థంగా నడిపిస్తున్న బ్లడ్ బ్యాంక్‌లో రక్తాన్ని అమ్ముకుంటున్నారంటూ కొంతమంది చేస్తున్న దారుణమైన ఆరోపణలు పూర్తిగా మూర్ఖత్వంతో కూడుకున్నవని ఆయన కొట్టిపారేశారు.

సినిమాల్లో తాను తీసుకునే భారీ పారితోషికంతో సమానమైన మొత్తాన్ని రక్తం విక్రయించడం ద్వారా సంపాదించాలంటే.. అసలు ఎన్ని కోట్ల రక్తం ప్యాకెట్లను విక్రయించాల్సి ఉంటుందో విమర్శలు చేసేవారికి కనీస ఆలోచన ఉందా? అని చిరంజీవి ఘాటుగా ప్రశ్నించారు. ఎవరి వద్ద నుంచి ఎలాంటి డొనేషన్లు స్వీకరించకుండా, కేవలం తన సొంత కష్టార్జితంతోనే ఈ సేవా సంస్థను స్థాపించి నడుపుతున్నానని స్పష్టం చేశారు. రక్తదానం అనే పవిత్ర ప్రక్రియ ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడుతున్న వేళ, ఇటువంటి పనికిమాలిన వ్యాఖ్యలను తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇవ్వనని, ధర్మమే తనను కాపాడుతుందని వ్యాఖ్యానించారు.

# సినీ ప్రయాణంలో 48 ఏళ్లు పూర్తి..



**'శివశంకర వర ప్రసాద్' నుంచి 'చిరంజీవి' వరకు అపూర్వ ప్రయాణంపై మెగాస్టార్ భావోద్వేగం**





తన జీవితంలో అతిపెద్ద విజయమని వ్యాఖ్య తెలుగు చలనచిత్ర పరిశ్రమలోకి ఒక సామాన్యుడిగా అడుగుపెట్టి, ఎన్నో విజయాలను సొంతం చేసుకుని మెగాస్టార్ గా అవతరించిన చిరంజీవి... తన సినీ ప్రయాణంలో 48 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా అత్యంత భావోద్వేగపూరిత పోస్ట్‌ను పంచుకున్నారు. 1978 సెప్టెంబర్ 22న తాను నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' వెండితెరపై విడుదలైన రోజే తన జీవితంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ రోజున కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే తన అసలు పేరును 'చిరంజీవి'గా మార్చుకున్నానని, నేడు అదే పేరు తనకు కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత గుర్తింపుగా మిగిలిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు.

సుదీర్ఘమైన ఈ 48 ఏళ్ల పయనంలో ఎన్నో రకాల పాత్రలను పోషించానని, లెక్కలేనన్ని అపూర్వ విజయాలు, గౌరవాలు, జాతీయ అంతర్జాతీయ అవార్డులను అందుకున్నానని చిరంజీవి పేర్కొన్నారు. తనకు నటుడిగా అవకాశాలు ఇచ్చిన నిర్మాతలు, తనలోని సరికొత్త నటనను ఆవిష్కరించిన దర్శకులు, అహర్నిశలు శ్రమించిన సాంకేతిక నిపుణులు, తోటి నటీనటులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇవన్నీ ఒకెత్తయితే తనపై కోట్లాది మంది అభిమానులు చూపిస్తున్న నిరంతర ప్రేమాభిమానాలే తన జీవితంలో అతిపెద్ద విజయమని, అభిమానులను తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ శిరస్సు వంచి ధన్యవాదాలు అర్పిస్తున్నానని వెల్లడించారు. కాగా, చిరు నటించిన మొదటి సినిమా 'పునాది రాళ్లు' అయినప్పటికీ, 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదలైంది. ప్రస్తుతం ఆయన 'కాకా', 'విశ్వంభర' వంటి భారీ ప్రాజెక్టులతో వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతున్నారు.

# మహావీర్ కర్ణగా రాఘవ లారెన్స్..

## అంచనాలు పెంచుతున్న ఫస్ట్ లుక్!




ప్రముఖ నటుడు రాఘవ లారెన్స్, దర్శకుడు రమేశ్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'మహావీర్ కర్ణ' నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో కర్ణుడి పాత్రలో రాఘవ లారెన్స్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ మూవీస్ తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఈ పోస్టర్‌ను విడుదల చేయడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. పెన్ మూవీస్ అధినేత జయంతిలాల్ గడ, ఆర్‌వి స్టూడియోస్ మరియు శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సుమారు రూ. 150 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాఘవ లారెన్స్ తన కెరీర్‌లో మొదటిసారిగా ఒక పౌరాణిక పాత్రను పోషిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమాను ప్రేక్షకులకు ఒక గొప్ప విజువల్ ఫీస్ట్‌గా అందించాలనే లక్ష్యంతో మేకర్స్ పని చేస్తున్నారని సమాచారం. ఇందుకోసం భారీ సెట్లు, ఆనాటి కాలాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్లు, కళ్లు చెదిరే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అత్యాధునిక విఎఫ్ఎక్స్ హంగులతో కర్ణుడి ప్రపంచాన్ని అపూర్వమైన రీతిలో తెరపై ఆవిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. గంభీరమైన రాజ్యాలు, పురాతన యుద్ధ క్షేత్రాలు, ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలని దర్శకుడు రమేశ్ వర్మ భావిస్తున్నారు. గౌరవం, విధి, విశ్వాసం, త్యాగాలకు ప్రతీకగా నిలిచే కర్ణుడి పాత్రలో లారెన్స్ ఎలా ఉంటారన్నది ఆసక్తికరం. సినిమాలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ఒక్కొక్కటిగా వెల్లడిస్తామని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# రష్మిక అంకితభావం అద్భుతం..

**: 'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లే**




రష్మిక మందన్న ప్రధాన పాత్రలో తాను దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా' గురించి, ఆమెతో తనకున్న అనుబంధం గురించి దర్శకుడు రవీంద్ర పుల్లే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రష్మికతో కలిసి పనిచేయడం ఒక స్ఫూర్తిదాయకమైన, మర్చిపోలేని అనుభూతి అని ఆయన అన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సుదీర్ఘమైన, ఎమోషనల్ పోస్ట్ చేశారు. "కొన్ని పుట్టినరోజులు కేవలం శుభాకాంక్షల వల్ల ప్రత్యేకంగా నిలుస్తాయి. కానీ ఈ పుట్టినరోజు మాత్రం ఆ విషెస్ చెప్పిన వారి వల్ల మరింత ప్రత్యేకంగా మారింది. నాకు కాల్స్, మెసేజ్‌లు, పోస్టుల ద్వారా విషెస్ చెప్పిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీరు చూపించిన ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది" అంటూ రవీంద్ర తన పోస్టులో పేర్కొన్నారు. అనంతరం 'మైసా' చిత్రం గురించి ప్రస్తావిస్తూ.. "మా ప్రయాణంపై నమ్మకం ఉంచి, 'మైసా' చిత్రాన్ని ఇంతగా ఆదరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రోత్సాహం మాటల్లో చెప్పలేనిది. ఈ కల నిజం కావడానికి అండగా నిలిచిన నా టీమ్, కుటుంబం, స్నేహితులు, ముఖ్యంగా రష్మిక మందన్న గారికి నేను ఎంతో రుణపడి ఉంటాను" అని ఆయన వివరించారు. రష్మిక గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "ఈ సినిమాను నమ్మి, ఎంతో విశ్వాసంతో నిలబడిన రష్మిక గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. 'మైసా' కోసం ఆమె ఎంతో నిజాయితీ, అంకితభావం, హృదయంతో పనిచేశారు. ఆమెతో కలిసి పనిచేయడం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఈ ప్రయాణంలో ఆమె ఒక ముఖ్యమైన భాగం కావడం సంతోషంగా ఉంది" అని రవీంద్ర పుల్లే తెలిపారు. "మీ అందరి ప్రేమ నన్ను మరింత బాధ్యతాయుతంగా ఉండేలా చేస్తుంది. మెరుగైన పని చేయడానికి నన్ను ప్రోత్సహిస్తుంది. మరిన్ని మంచి కథలతో మీ ముందుకు వస్తాను. ఈ ప్రయాణంలో అందరం కలిసి ముందుకు సాగుదాం" అని చెబుతూ ఆయన తన పోస్టును ముగించారు. ప్రస్తుతం రవీంద్ర పుల్లే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# స్టైలిష్ అవతార్‌లో రాశి ఖన్నా..

## మోనోక్రోమ్ ట్రెండ్ సెట్!



టాలీవుడ్ లోనే కాక బాలీవుడ్ చిత్ర పరిశ్రమలలో పవర్-డ్రెస్సింగ్ గోల్స్‌ను సెట్ చేస్తూ అలరిస్తున్న బ్యూటీ రాశి ఖన్నా, తాజాగా తన స్టైలిష్ ఫోటోలతో సోషల్ మీడియాను ఊపేస్తోంది. షార్ప్‌గా ఉన్న క్లాసీ వైట్ బ్లేజర్ మిని డ్రెస్‌లో ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ అండ్ రాయల్ పోజులు నెటిజన్లను అవాక్కయ్యేలా చేస్తున్నాయి. మోడర్న్ టచ్‌తో ఉన్న ఈ మోనోక్రోమ్ అవతార్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఫ్యాన్స్ మనసులను కొల్లగొడుతున్నాయి..ఆ విశేషాలు చూద్దాం.. తాజా స్పెషల్ ఫోటోషూట్ కోసం రాశి ఖన్నా ప్రసిద్ధ స్టైలిస్ట్ షీఫా జే గిలానీ డిజైన్ చేసిన వైట్ బ్లేజర్ మిని డ్రెస్‌ను ఎంచుకుంది. ఇక ప్లంగింగ్ నెక్‌లైన్, స్ట్రక్చర్డ్ షోల్డర్స్‌తో ఉన్న ఈ వైట్ అవుట్‌ఫిట్‌లో రాశి ఎంతో ఎలిగంట్‌గా కనిపిస్తోంది. దీనికి తగ్గట్టుగా సాఫ్ట్ రెట్రో వేవ్ బ్యాంగ్స్, వార్మ్ బ్లష్ టోన్స్, నూడ్ లిప్‌స్టిక్ జత చేసి ఆమె ఇచ్చిన రాయల్ లుక్ ఈ ఫోటోషూట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది సోషల్ మీడియాలో ఈ గ్లామరస్ పిక్స్ షేర్ చేస్తూ రాశి ఖన్నా "మీరు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తూ ఉన్న సమయంలో.." అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు "స్టన్నింగ్", "బ్యూటిఫుల్ ఐకాన్", "ఫ్యాషన్ క్వీన్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. వరుస విజయాలతో సక్సెస్ ట్రాక్: ఇక 'యోధ', 'అరన్మనై 4', 'ది సబర్మతి రిపోర్ట్' వంటి సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించి మంచి విజయాలు అందుకుంది రాశి. నటిగా తనలోని వైవిధ్యాన్ని చూపుతూనే, మరోవైపు హెవీ ఫ్యాషన్ ఎడిటోరియల్ షూట్స్‌తో సౌత్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ టాప్ స్టైల్ ఐకాన్‌గా గుర్తింపు తెచ్చుకుంది.

# రణబాలి నుంచి మెలోడీ సర్ప్రైజ్..



టాలీవుడ్ మోస్ట్ హిట్ పేయిర్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కాంబినేషన్‌లో వస్తున్న సరికొత్త పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీగా నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి "ఏందయ్యా స్వామి" అనే బ్యూటిఫుల్ లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. 1850ల కాలం నాటి పల్లెటూరి వాతావరణం, నూతన దంపతుల ముద్దుల అనుబంధాన్ని చాటే ఈ పాట వినగానే శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తోంది. ాాశ్రీంశీ =ఘుఎ – నాని సినిమాల్లో ఇప్పటివరకు ఇలాంటి విలనే లేడా? రాయల్ మ్యాజిక్‌లా విజయ్-రష్మిక కెమిస్ట్రీ: 'రణబాలి' సినిమాలో విజయ్ దేవరకొండ రణబాలిగా, రష్మిక మందన్న జయమ్మగా నటిస్తున్నారు. ఈ "ఏందయ్యా స్వామి" పాట వీరిద్దరి పెళ్లి వేడుక నేపథ్యంతో పాటు నూతన దంపతుల మధ్య ఉండే అమాయకమైన ప్రేమను, సాన్నిహిత్యాన్ని ఎంతో అందంగా చూపుతోంది. ఇక 19వ శతాబ్దపు తెలుగు సాంప్రదాయ పెళ్లి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన తీరు, వారిద్దరి మధ్య ఉన్న హిట్ కెమిస్ట్రీ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అజయ్-అతుల్ దివ్యమైన సంగీతం: ఈ పాటకు ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన స్వరాలు ప్రధాన బలం. పల్లెటూరి జానపద శైలి, ఆధునిక మెలోడీ ట్యూన్స్ కలబోతగా రూపొందిన ఈ పాట వినగానే రిపీట్ మోడ్‌లో పెట్టుకునేలా ఉంది. శ్వేతా మోహన్, అజయ్ గోగావాలే తమ తియ్యని గొంతుతో ఈ మెలోడీకి ప్రాణం పోయగా, సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం నూతన దంపతుల అనురాగాన్ని ఎంతో చక్కగా ఆవిష్కరించింది. ఈ పాట పూర్తి స్థాయిలో విడుదలకాక ముందే, దీనికి సంబంధించిన చిన్న వెడ్డింగ్ ప్రోమో సోషల్ మీడియాను ఊపేసింది. ఇప్పుడు ఫుల్ లిరికల్ సాంగ్ రావడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. విజువల్ గ్రాండియర్, ఎమోషనల్ స్టోరీ టెల్లింగ్, అద్భుతమైన మ్యూజిక్ కలగలిసి ఈ పాటను ఒక టైమ్‌లెస్ లవ్ యాంథమ్‌గా మార్చేశాయి. అక్టోబర్ 16న థియేటర్లలోకి రణబాలి: ఇప్పటికే "ఏందయ్యా స్వామి" పాటతో శ్రోతల మనసు దోచుకున్న 'రణబాలి' చిత్రంపై అంచనాలు తారస్థాయికి చేరాయి. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రం అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఇక విజయ్-రష్మిక మ్యాజిక్ మళ్లీ రిపీట్ కావడం ఖాయమని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.